ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
7
ఆదివారం 26 జనవరి 2025



8
బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు
నేటి నుంచి 29 వరకు నిర్వహణ
సకల జనులకు సదుపాయాలు
మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్



భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

జాతీయస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో బాపట్ల జిల్లాకు నాలుగో స్థానం

'మధ్యవర్తిత్వం'తో మంచి ప్రయోజనాలు
- సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవచ్చు
- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి
సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

నేడు పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర వేడుకలకు పోలీస్ పరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. ఆదివారం జరగనున్న వేడు కల ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. వివిధ విభాగాలకు సంబంధించి ఈ ఏడు నెలల వ్యవధిలో ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రతిబింబించేలా శకటాలు ప్రద ర్శించనున్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందించనున్నారు. 4 ప్లటూన్ల పోలీసు కవాతు కూడా గణతంత్ర వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవ నున్నది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ప్రాథమ్యాలతో పాటు ఇప్పటి వరకు సాధించిన విజయాలను వేడుకల్లో కలెక్టర్ వెంకటమురళి వివరించనున్నారు. జెండా ఎగురవేసిన అనంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తారు.



బాపట్ల పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో కవాతు రిహార్సల్స్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్ డూడి

పోలీసు కవాతు రిహార్సల్స్ పరిశీలించిన ఎస్పీ

గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎస్పీ తుషార్‌డూడీ అధికారులను ఆదేశించారు. శనివారం పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో కవాతు రిహార్సల్స్‌ను నిర్వహించారు. ఎస్పీ పరిశీలించి ప లుసూచనలు చేశారు. పోలీసు జాగిలాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి ఆధ్వర్యంలో కవాతు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విఠలేశ్వర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, ఆర్‌ఐలు మౌలుద్దీన్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



రిహార్సల్స్‌లో పోలీసు జాగిలం ప్రదర్శన

ఓటుతోనే దేశభవిష్యత్తు

- అందరూ సద్వినియోగం చేసుకోవాలి
- ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ జె.వెంకటమురళి
- ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమైనది : ఎస్పీ



వృద్ధ ఓటర్లను సన్మానిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, జేసీ ప్రఖర్‌జైన్, ఆర్డీవో పి.గ్లోరియా

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దేశ భవిష్యత్తును నిర్ణ యించే కీలకమైన ఓటును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2011 నుంచి ప్రతి సంవత్స రం జాతీయ ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. ప్ర పంచ జనాభా సుమారు 820 కోట్లు కాగా భారతదేశంలో ఓ టర్ల సంఖ్య 100 కోట్లుగా ఉందన్నారు. అందుకే ప్రపంచంలో భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడుతుంద న్నారు. 75 సంవత్సరాలుగా ఎన్ని కల కమిషన్ ఎన్నికల బాధ్యతను నిర్వహిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఓటర్ల జాబితా నవీకరణ చేయాలని కేంద్ర ఎన్నిక ల కమిషన్ నిర్ణయించిందన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్ర క్రియ 27 అక్టోబరు 2024 నుంచి 28 నవంబరు 2024 వరకు జరిగిందన్నారు. 2025 నాటికి ఓటర్ల సం ఖ్య 12,90,986గా ఉందన్నారు. అంతకముందు ఓటర్ల దినోత్సవానికి సంబంధించి అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. వృద్ధ ఓటర్లైన పేరం నాగేశ్వ రరావు, పేరం వెంకటేశ్వర్లును కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేసీ ప్ర ఖర్‌జైన్, డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, ఆర్డీవో పి.గ్లోరియా, తహసీల్దార్ షేక్.సలీమా, క మిషనర్ జి.రఘునాథరెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

పోలీసులతో ప్రతిజ్ఞ

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్క రించుకుని పోలీసులచే ఎస్పీ తుషార్ డూడీ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజాస్వా మ్యం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు విని యోగించుకోవాలని ఎస్పీ తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యత ను గ్రహించి ప్రతి ఒక్కరూ వినియోగించుకోవడంపై అవగా హన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్ర మంలో ఏఎస్పీ విఠలేశ్వర్, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారధి, ఎ స్‌బీ ఇన్‌స్పెక్టర్ జి.నారాయణ, అడ్మిన్ ఆర్‌ఐ మౌలుద్దీన్, వెల్ఫే ర్ ఆర్‌ఐ శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మమ్మల్ని లెక్క చేయడం లేదు

- ఎక్కడ ఉంటారో.. ఏమిచేస్తారో తెలియడంలేదు
- సచివాలయం సిబ్బందిపై ఎంపీడీవోల ఫిర్యాదులు
- తహసీల్దార్లు చెప్పిందే కలెక్టర్లు చేస్తున్నారని ఆరోపణ
- శిక్షణా కార్యక్రమంలో గళమెత్తిన మండల అభివృద్ధి అధికారులు
- మండల స్థాయిలో ఎంపీడీవోలే కలెక్టర్లు : జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): 'మమ్మ ల్ని అసలు లెక్క చేయడం లేదు. ఎనర్జీ అసిస్టెంట్.. సర్వేయర్.. వాళ్లొక ప్రత్యేకమైన వారిలా ప్రవర్తిస్తారు. అసలు వారెక్కడ ఉంటారో.. ఏమి చేస్తారో తెలియదు. సర్వేల్లో ఎవరెవరు వెనుక బడి ఉన్నారో ఆధారాలతో చూపిస్తా ఉంటే కలెక్టర్లు మేము చెప్పింది పట్టించుకోరు. తహసీల్దార్లు ఏది చెబితే అదే వాళ్లు(కలెక్టర్లు) వింటు న్నారు. చేస్తున్నారు. మా బాధలు ఎన్నని చెప్పాలి..' అంటూ ఉమ్మడి గుంటూరు జిల్లాలోని ఎంపీడీవో (మండల అభివృద్ధి అధికారులు)లు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. గుంటూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవో లకు శిక్షణా కార్యక్రమం జరిగింది. సీఈవో జ్యోతిబసు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టీనా పాల్గొని ప్రసంగించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలే కలెక్టర్లని ఆమె చెప్పారు. ఎమ్మెల్యేల ఒత్తిడి ఉందని జడ్పీ ఆస్తులు అన్యాక్రాంతం అవుతున్నా కొందరు అధికారులు చూస్తూ కూర్చుంటు న్నారన్నారు. కాకుమాను మండలంలో తీర్మాన ప్రతులను చించి కొత్త వాటిని చేర్చారంటే దానికి ఎవరిని బాధ్యులను చేయాలని ప్రశ్నించారు. ప్రొటోకాల్ వ్యవహారంలో మూడేళ్లుగా పోరాటం జరుగుతూనే ఉందన్నారు. చివరకు జిల్లా పరిషత్ నిధులు ఇచ్చినా చైర్‌పర్సన్ పేరు లేకుండా శిలాఫలకం తయారు చేస్తుంటే ఎంపీడీవోలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఏమి జరిగిందో.. ఇప్పుడు అదే జరుగుతుందన్నారు. ఎంపీడీవో ఉమాదేవి మాట్లాడుతూ ఏఏ సందర్భంలో ఎవరి పేర్లు శిలాఫలకంపై వేయాలన్న అంశంపై ప్రభుత్వ ఉత్తర్వులు స్పష్టంగా ఉన్నాయని, కొందరు ఏఈలే గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. జీవో ప్రకారం శిలాఫలకంపై అధికారులు, కాంట్రాక్టర్ల పేర్లు వేయించాల్సిన పనిలేదన్నారు. ప్రొటోకాల్ ప్రకారం పేర్లు వేయించడానికి తాము యుద్ధం చెయ్యాల్సి వస్తుందని నూజెండ్ల, తాడికొండ ఎంపీడీవోలు తెలిపారు. ఈ సమ స్య పరిష్కారం కోసం డీఈలతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కొందరు ఏఈలే ప్రొటోకాల్ వ్యవహారంలో ఎమ్మెల్యేలను పక్కదారి పట్టిస్తున్నా రన్నారు. జడ్పీ నుంచి మండలాలకు వస్తున్న నిధుల వివరాలు తమకు రావడం లేదని రాజుపాలెం ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. ఏఈల దయా దాక్షిణ్యాలపై నిధుల సమాచారం మండల పరిషత్‌కు చేరుతుందన్నారు. నిధులు ఎక్కడ కేటాయించాలో నిర్ణయించాల్సింది మండల పరిషత్ పాలకవర్గం అయితే.. ఏఈల అత్యుత్సాహం వల్ల ఆ పని ఎమ్మెల్యేలు చేస్తున్నారని పలువురు ధ్వజమెత్తారు. నిధులు జడ్పీ నుంచి తీసుకున్నా ఫొటోలు మాత్రం ఎంపీ, ఎమ్మెల్యేలవి పెద్దవిగా వేస్తున్నారన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో కన్వీనర్‌గా ఏర్పాటు చేసిన జడ్పీ ఆస్తుల పరిరక్షణ కమిటీ సమావేశం ఎక్కడా జరగడం లేదని, ఆ సమావేశాలు ఎప్పుడు ఏర్పాటు చేశారో చెప్పా లని చైర్‌పర్సన్ ఎంపీడీవోలను ప్రశ్నించారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రభుత్వం చెప్పినట్లుగా ఈ-ఆఫీసు తప్పనిసరిగా అమలు చేయాలని సీఈవో తెలిపారు. రికార్డుల నిర్వహణ కూడా సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో చొప్పర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టీనా

అడహాక్ కమిటీ అధ్యక్షుడిగా బండి



నూతనంగా ఎంపికైన జిల్లా ఎంపీడీవోల సంఘం అడహాక్ కమిటీ

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంపీడీవోల సంఘం అడహాక్ కమిటీ అధ్యక్షుడిగా బండి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం ఈ ఎన్నిక జరిగింది. ఎన్నికలు జరిగే వరకు ఈ అడహాక్ కమిటీ ఉనికిలో ఉంటుందని నాయకులు ప్రకటించారు. కమిటీ సభ్యులుగా తొమ్మిది మంది ఎంపీడీవోలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ఎంపీడీవోలు మాట్లాడుతూ వివిధ విభాగాలకు చెందిన పనులను ఎంపీడీవోలు పర్యవేక్షించాల్సి రావటంతో పని భారం పెరుగుతుందని అన్నారు. దీనివలన పంచాయతీరాజ్‌కు సంబంధించిన ముఖ్య విషయాలపై దృష్టి సారించడం సాధ్యం కావటం లేదన్నారు. తద్వారా మండల పరిపాలనకు ఆటంకం ఏర్పడుతుందని చెప్పారు. నూతనంగా ఎన్నుకున్న అడహాక్ కమిటీ ఉమ్మడి జిల్లాలోని ఎంపీడీవోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలిపారు.

డిగ్రీ పరీక్షల షెడ్యూల్ విడుదల

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలో డిగ్రీ కోర్సులో 4వ సెమిస్టర్ విద్యార్థులకు రెగ్యులర్, సప్లమెంటరీ లతోపాటు 4వ సెమిస్టర్‌లో వన్ టైం ఆపర్చునిటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు సీఈ ఆలపాటి శివప్రసాదరావు తెలిపారు. ఫిబ్రవరి 20వ తేదీలోగా సంబంధిత విద్యార్థులు ఫీజులు చెల్లించాలన్నారు. రూ.100 అపరాధంతో ఫిబ్రవరి 24వ తేదీలోగా ఫీజు చెల్లించవచ్చన్నారు. థియరీ పరీక్షలు మార్చి 25వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని వివరించారు. ఫీజుల వివరాలు, పరీక్షల షెడ్యూల్ డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ. ఏఎన్‌యూ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని సీఈ తెలిపారు.

ఎంహెచ్ఆర్‌డీ ప్రాజెక్టు పరిశీలన

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో నిర్వహిస్తున్న ఎంహెచ్‌ఆర్‌డి ల్యాబ్‌ను పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ సిస్టం (పీఎఫ్ఎంఎస్)కు చెందిన ప్రతినిధులు నితీష్ కుమార్, దివ్యాన్స్ శనివారం సందర్శించారు. ఎం.హెచ్.ఆర్.డి ప్రాజెక్టులో భాగంగా నిధి స్కీమ్ కింద ఫిజిక్స్ విభాగం ఎంహెచ్‌ఆర్‌డి ల్యాబ్‌ను నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు ప్రిన్సిపాల్, ఇన్వెస్టిగేటర్, ఓఎస్‌డీ ఆచార్య ఆర్‌వీఎస్ఎస్ఎన్. రవికుమార్ పీఎఫ్ఎంఎస్‌కి సంబంధించిన వివరాలను సభ్యులకు వివరించారు. పరిశోధనలు ఉత్తమ ఫలితాలు సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఎఫ్ఎంఎస్ ప్రతినిధులను ఉద్దేశించి ఇన్‌చార్జ్ వీసీ ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం ఎం.హెచ్.ఆర్.డి ప్రాజెక్టు విజయవంతంగా పూర్తి చేసేందుకు విశ్వవిద్యాలయం కూడా పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని వివరించారు.

బైబిల్ మిషన్ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు

- నేటి నుంచి 29 వరకు నిర్వహణ
- సకల జనులకు సదుపాయాలు
- మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బైబిల్ మిషన్ 87వ మహోత్సవాలకు భారీ ఏర్పాట్లు చేసినట్లు బైబిల్ మిషన్ అధ్యక్షుడు, మహోత్సవాల కన్వీనర్ జె.శామ్యూల్ కిరణ్ శనివారం తెలిపారు. భక్తులకు సకల సదుపాయాలు కల్పించినట్లు చెప్పారు. మహోత్సవాలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, బీహార్, పశ్చిమ బెంగాల్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు, సింగపూర్, మలేషియా, అమెరికా, దుబాయ్ దేశాల భక్తులు మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు.

మహోత్సవాల చరిత్ర

ఫాదర్ ఎం.దేవదాస్ జీవించి ఉన్న కాలంలో ప్రతి ఏడాది జనవరి 13, 14 తేదీల్లో గుంటూరు బేతేలు గృహ ఆవరణలో సభలు జరిగేవి. 1961 నుంచి కన్నా వారి తోటలోని క్రీస్తు దేవాలయ ఆవరణలో సభలు జరిగేవి. పెరుగుతున్న అసంఖ్యాక భక్తుల రద్దీతో గుంటూరు పరిధిలో పలు ప్రాంతంలో మహోత్సవాలు నిర్వహించారు. దాదాపు 1995 నుంచి నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. బైబిల్ మిషన్ అధ్యక్షుడు, పెదకాకాని స్వస్థిశాల నిర్వాహకులు రెవరెండ్. జె.శామ్యూల్ కిరణ్ 25 సంవత్సరాలుగా బైబిల్ మిషన్ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు.



మహోత్సవాల ముఖద్వారం

భక్తులకు సకల సదుపాయాలు

మహోత్సవాల్లో పాల్గొనే భక్తులను దృష్టిలో పెట్టుకొని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించారు. నిత్య అన్న సంతర్పణతోపాటు మంచినీటి సౌకర్యం, సాధారణ అవసరాలకు నీటిని ఏర్పాటు చేశారు. రోజువారి అవసరాలు తీర్చుకునేందుకు ప్రత్యేకం సదుపాయాలు అందుబాటులో ఉంచారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తిస్థాయిలో పోలీస్ అధికారుల పర్యవేక్షణతోపాటు ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, వలంటరీలు కూడా భద్రత విధులు నిర్వహిస్తున్నారు. ప్రధాన కూడలి, సభా వేదికపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆర్టీసీ, రైల్వే శాఖలవారు ప్రత్యేక రవాణా సదుపాయాలను కల్పించారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రత్యేకంగా కమిటీలను నియమించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- సీజీఎస్‌టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి

కొండవీడుకోట (యడ్లపాడు), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీజీఎస్‌టీ గుంటూరు కమిషనర్ సాధు నరసింహారెడ్డి పిలుపు నిచ్చారు. స్వచ్ఛత.. పఖ్వాడా-2025 కార్యక్రమాల్లో భాగంగా సీజీఎస్‌టీ కమిషనరేట్ అధికారుల బృందం శనివారం కొండవీడుకోటలో స్వచ్ఛత.. ట్రెక్కింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. గుంటూరుకు చెందిన ట్రెక్కింగ్ కింగ్స్ , డెకాథ్లాన్ సంస్థలతో కలసి చుక్కలకొండ బురుజుపైకి ట్రెక్కింగ్ నిర్వహించి స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బురుజు సమీపంలోని ప్లాస్టిక్ వ్యర్థాలు, పర్యావరణానికి హాని కలిగించే చెత్త చెదారాలను తొలగించారు. స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గుంటూరు కమిషనరేట్ పరిధిలో స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. కమిషనరేట్ పరిధిలో పట్టుబడిన రూ.12.5 కోట్ల విలువైన గంజాయి, విదేశీ సిగరెట్లు, చైనీస్ వెల్లుల్లిని ఇటీవల దహనం చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సీజీఎస్‌టీ గుంటూరు కమిషనరేట్ పరిధిలోని సిబ్బంది, ట్రెక్కింగ్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



బురుజు సమీపంలోని పరిసరాలను శుభ్రం చేస్తున్న సీజీఎస్‌టీ గుంటూరు కమిషనరేట్ అధికారులు

నంబూరులో 4 రైళ్లకు తాత్కాలిక నిలుపుదల సౌకర్యం

గుంటూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బైబిల్ మిషన్ మహాసభల దృష్ట్యా నంబూరు రైల్వేస్టేషన్‌లో నాలుగు ఎక్స్‌ప్రెస్ రైళ్లకు తాత్కాలికంగా నిలుపుదల సౌకర్యం కల్పిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఎ.శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు మాత్రమే ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. నంబరు 17282 నరసపూర్ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ ఉదయం 10.42కి నంబూరుకు వచ్చి 10.44కి బయలుదేరుతుంది. నంబరు 18281 గుంటూరు - నరసపూర్ రైలు సాయంత్రం 5.53కి నంబూరు వచ్చి 5.55కి బయలుదేరుతుంది. నంబరు 17016 సికింద్రాబాద్ - భువనేశ్వర్ విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 9.50కి వచ్చి 9.52కి, నంబరు 17015 భువనేశ్వర్ - సికింద్రాబాద్ విశాఖ ఎక్స్‌ప్రెస్ అర్ధరాత్రి దాటాక 12.30కి వచ్చి 12.32కి బయలుదేరుతుంది. అలానే ఒక అన్‌రిజర్వుడ్ రైలుని కూడా నడపబోతున్నామన్నారు. ఈ నెల 26వ తేదీన వేకువజామున 5.30 గంటలకు నంబరు 07223 కాకినాడ టౌన్ - గుంటూరు ప్యాసింజర్ రైలు బయలుదేరి మధ్యాహ్నం 12.50కి గుంటూరుకు చేరుకొంటుంది. నంబరు 07224 గుంటూరు - కాకినాడ టౌన్ ప్యాసింజర్ రైలు ఈ నెల 29వ తేదీన మధ్యాహ్నం 1.50కి బయలుదేరి రాత్రి 8.40కి కాకినాడటౌన్‌కు చేరుకొంటుందన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

పెదకాకాని, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు కీలకపాత్ర పోషిస్తుందని ఏఎన్‌యూ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్ ఆచార్య కె. గంగాధరరావు సూచించారు. శనివారం 75వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ ఆధ్వర్యంలో ఓటు అవగాహన, ఓటు ప్రాధాన్యత, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు పాత్రపై విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని డాక్టర్ అబ్దుల్ కలాం విగ్రహం వద్ద నుంచి వర్సిటీ ముఖద్వారం వరకు ర్యాలీ జరిగింది. ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభం అంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ ప్లకార్డులు చేతపట్టుకుని ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థుల ర్యాలీని ఉద్దేశించి ఇన్‌చార్జ్ వీసీ గంగాధరరావు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, సీడీసీ డీన్ ఆచార్య వి.రవికుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దివ్య తేజో మూర్తి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.వీరయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సురేష్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రమీలారాణి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సిద్దయ్య, అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపికృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, సీఎస్ఆర్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నిరూపమ, ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవికుమార్, ఎన్‌సీసీ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ బి.బాలాజీ, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



యూనివర్సిటీ మెయిన్ గేట్ ఎదుట విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్

‘మధ్యవర్తిత్వం’తో మంచి ప్రయోజనాలు

- సామరస్యంగా సమస్యలు పరిష్కరించుకోవచ్చు
- ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

గుంటూరు(లీగల్), జనవరి 25 (ఆంధ్రజ్యోతి): వివాదాల పరిష్కారానికి ‘మధ్యవర్తిత్వం’ మంచి మార్గంగా రూపొందుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యనిర్వాహక అధ్యక్షుడు జస్టిస్ రవినాథ్ తిల్హరి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం గుంటూరు జింఖానా ఆడిటోరియంలో న్యాయవాదులకు ‘మధ్యవర్తిత్వం’ పై అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జస్టిస్ తిల్హరి మాట్లాడుతూ సామాన్యుడికి కూడా సత్వర న్యాయం అందించటమే వ్యవస్థ ముఖ్య ఉద్దేశమని చెప్పారు. కోర్టులో వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవడం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంతో కోర్టులపై పని భారం తప్పుతుందనీ, తద్వారా న్యాయవ్యవస్థ మరింత సమర్థవంతంగా పని చేయవచ్చని అన్నారు. వాణిజ్య, వివాహ, కుటుంబ సంబంధమైన వివాదాలను మధ్యవర్తిత్వం ద్వారా సమర్థవంతంగా పరిష్కరించవచ్చని చెప్పారు. న్యాయవాదులు మధ్యవర్తిత్వంపై మెలకువలు నేర్చుకొని, తమ దగ్గరకు వచ్చే కక్షిదారులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. మధ్యవర్తిత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఎం.బబిత మాట్లాడుతూ న్యాయవాదులకు మధ్యవర్తిత్వంపై నిపుణులచే శిక్షణ ఇప్పించి వారి నైపుణ్యాన్ని పెంచటం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలోని 145 మండల లీగల్ సర్వీసెస్ కమిటీలు, 13 జిల్లా న్యాయ సేవాధికార సంస్థల నుంచి న్యాయవాదులు పాల్గొన్న కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వైవీఎస్‌బీజీ పార్థసారధి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.మాలతి, న్యాయవాదులకు ఈ అంశంపై శిక్షణ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు మీడియేషన్ కమిటీ నియమించిన రిసోర్స్ పర్సన్‌లు రత్నతార, అరుణాచలం పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

మంత్రి లోకేశ్‌కు స్వాగతం పలికిన భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పూల బొకే అందించి స్వాగతం పలికారు. మంత్రి లోకేశ్ దావోస్ పర్యటన ముగించుకొని గన్నవరం విమానాశ్రయానికి శనివారం తెల్లవారు జామున 2 గంటలకు వచ్చారు. లోకేశ్‌ను కలిసి బొకే అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవటంలో లోకేశ్ సఫలమయ్యారన్నారు.



మంత్రి లోకేశ్‌కు పూల బొకే అందిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో నాలుగో స్థానం

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): దక్షిణ భారత స్థాయి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో బాపట్ల జిల్లాకు నాలుగో స్థానం లభించింది. జిల్లాలోని సంతమాగులూరు మండలం మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయురాలు కొల్లి మోహనాంజలి ఆధ్వర్యంలో విద్యార్థులు చదలవాడ సాయిరాం ధీరజ్, కుంచాల వెంకటేష్ రూపొందించిన మల్టీ పర్పస్ అగ్రికల్చర్ మిషన్ నాలుగో స్థానంలో నిలిచింది. వీరికి పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి నమఃశివాయ, స్పీకర్ సెల్వం బహుమతి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో జిల్లా సైన్స్ అధికారి మహమ్మద్ సాదిక్, డిప్యూటీ డీఈవో జి.వెంకటేశ్వర్లు, ఎ.శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న పుదుచ్చేరి విద్యాశాఖ మంత్రి నమఃశివాయ, స్పీకర్ సెల్వం

బావిలో పడి వ్యక్తి మృతి

మాచవరం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మాచవరంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మాచవరంకు చెందిన అట్ల వెంకటేష్(34) ఈ నెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి ఇంటికి రాకపోవటంతో కుటుంబ సభ్యులు వారి బంధువుల గ్రామాల్లో విచారించినా ఆచూకీ తెలియలేదు. వెంకటేష్ తల్లి కృష్ణమ్మ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే శనివారం ఉదయం పిన్నెల్లి వెళ్లే దారిలో ఉన్న నేల బావిలో నుంచి వాసన వస్తున్నట్టు పొలాలకు వెళ్లిన కూలీలు గమనించి ఇరుగు పొరుగు వారికి చెప్పారు. ఈ విషయం వెంకటేష్ కుటుంబ సభ్యులకు చేరటంతో వారు వచ్చి మృతదేహాన్ని గుర్తించారు. ఎస్ఐ సతీష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

మందకృష్ణకు పద్మశ్రీ

మాదిగ జాతికి దక్కిన గౌరవం

గుంటూరు, జనవరి 25(ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించటం యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవంగా మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. పద్మశ్రీ పురస్కారంనకు ఎంపికైన మందకృష్ణకు తాను శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

పురుగు మందు తాగి యువతి మృతి

దాచేపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ముత్యాలంపాడు గ్రామానికి చెందిన గుమ్మడి తేజశ్విని(17) పురుగు మందు తాగి శనివారం మృతి చెందింది. తేజశ్విని శుక్రవారం పురుగు మందు తాగగా గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మార్కెటింగ్ శాఖతోనే లైసెన్సు పునరుద్ధరణ

గుంటూరు సిటీ, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం జరుగుతున్న లైసెన్సు పునరుద్ధరణ వ్యవహారంలో అగ్నిమాపక శాఖకు ఏవిధమైన సంబంధం లేదని జిల్లా కోల్డ్ స్టోరేజ్‌ల యజమానులు స్పష్టం చేశారు. లైసెన్సు పునరుద్ధరణకు సంబంధించి అన్ని విషయాలను మార్కెటింగ్ శాఖ చూస్తుందని పేర్కొన్నారు. అగ్నిమాపక శాఖకు చెందిన అధికారులతో సంబంధం లేకుండానే లైసెన్సులు పునరుద్ధరించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేశారని తెలిపారు. జిల్లా అభివృద్ధి మండలి సమావేశంలో జరిగిన తీర్మానానికి అనుగుణంగా లైసెన్స్‌లు పునరుద్ధరించేందుకు అఫిడవిట్ తీసుకుంటారని తెలిపారు.

బావిలో వృద్ధురాలి మృతదేహం

గురజాలటౌన్, జనవరి 25 (ఆంధ్రజ్యోతి): బావిలో వృద్ధురాలి మృతదేహం లభ్యమైన సంఘటన గురజాలలో చోటుచేసుకుంది. కారంపూడి రోడ్డులోని యాక్సిస్ బ్యాంకు పక్కన నిరుపయోగంగా ఉన్న బావిలో నుంచి శనివారం దుర్వాసన వెదజల్లడంతో స్థానికులు వెళ్లి చూడగా వృద్ధురాలి మృతదేహం కనిపించింది. పోలీసులకు సమాచారం అందించగా సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్‌కుమార్ మృతదేహాన్ని వెలుపలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం వైద్యశాలకు తరలించారు. మృతురాలు తంగెడ గ్రామానికి చెందిన మేదర సుందరమ్మ (80)గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆమెకు మతిస్థిమితం లేదనీ, తరచూ ఇంటి నుంచి వెళ్లి తిరిగి వస్తుండేదని కుటుంబ సభ్యులు తెలిపారు. గత మంగళవారం వెళ్లి తిరిగి రాలేదని చెప్పారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.90
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	145.154.165
చికెన్ విత్ స్కిన్	280.00
చికెన్ స్కిన్ లెస్	290.00

ఓటర్లకు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ శుభాకాంక్షలు



ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

కర్లపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు అందరికి జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలను బాపట్ల పార్లమెంట్ సభ్యుడు, లోకసభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటి చెప్పాలని ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు.

లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు

● సలగల రాజశేఖరబాబు



రాజశేఖరబాబు

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : భవిష్యత్తు తరాలకు మేలు చేసే విధంగా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు రానున్నాయని బాపట్ల అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు తెలిపారు. పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దావోస్‌లో జరిగిన ప్రపంచ పారిశ్రామిక వేత్తల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లు పాల్గొని రాష్ట్రం వైపు పారిశ్రామికవేత్తలు చూసే విధంగా చేశారన్నారు. పారిశ్రామికవేత్తలతో మాట్లాడి పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆహ్వానించటంలో వారు చేసిన కృషి హర్షణీయమన్నారు. వివిధ కంపెనీలు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. 1000 కిలోమీటర్లు విస్తరించియున్న సముద్రతీరంలో పరిశ్రమలు పెట్టటానికి ఔత్సాహికులు ముందుకు రావటం సంతోషదాయకమన్నారు. రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి రాజీనామా చేసినప్పటికి చేసిన తప్పులకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సలగల రాజశేఖరబాబు అన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

అమృతలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి విద్యార్థులకు దాత పరీక్ష సామగ్రిని శనివారం అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన క్రొత్తపల్లి సూర్యకాంతమాంబ జ్ఞాపకార్థం కుమారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు భాస్కరరావు ఆర్థిక సహాయంతో అమృతలూరు, తురుమెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు ఎన్నారై మల్లెపెద్ది వెంకటమురళి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పైనేని రత్నప్రసాద్, ఎస్ఎంసీ ఛైర్మన్ అరెమండ వినయ్‌బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మంతెనవారిపాలెం సర్పంచ్‌కు ఉత్తమ అవార్డు



లక్కంరాజు ఆదిలక్ష్మి

పిట్టలవానిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మంతెనవారిపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం విజయవాడలోని ఏపి రాజభవన్‌లో ఉత్తమ సర్పంచ్ అవార్డును అందుకోనున్నారని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.భాగ్యరాజు తెలిపారు. గ్రామపంచాయతీలో కోవిడ్ సమయంలో పారిశుధ్యంపై ప్రజలకు మెరుగైన సేవలందించినందుకు ఈ అవార్డుకు ఎంపికైనట్లు తెలిపారు.

వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సుదర్శన హోమం

నగరం, జనవరి 25(ఆంధ్రజ్యోతి): శ్రీగిరిపురంలోని శ్రీలక్ష్మీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు శనివారం వైభవంగా నిర్వహించారు. నగరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ కాటూరి శివరామప్రసాద్ ప్రత్యేకంగా సుదర్శన హోమం నిర్వహించి అనంతరం జరిగిన అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తీరప్రాంతంలోని పచ్చని గ్రామీణ వాతావరణంలోని స్వయంభుగా వెలసిన శ్రీలక్ష్మీపద్మావతి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో పూజా కార్యక్రమంలో పాల్గొనటం భగవంతుని ఆశీస్సులుగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సీఐను ఘనంగా సత్కరించారు.

ఆటో బోల్తా : వ్యక్తికి గాయాలు

కొల్లూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఆటో బోల్తా పడిన సంఘటనలో ఓ వ్యక్తి గాయాలపాలయ్యాడు. శనివారం వేమూరు మండలం చంపాడు గ్రామానికి చెందిన పీతా సురేష్ మండల పరిధిలోని ఈపూరు గ్రామంలో ఉన్న తన భార్య కోసం వెళుతుండగా ఈపూరు సమీపంలో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో సురేష్ కాలికి తీవ్ర గాయమైంది. వాహనదారులు గమనించి 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయగా క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తెనాలి వైద్యశాలకు తరలించారు.

దాతల సేవలు అభినందనీయం : ఎంఈవో

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎంఈవో ఎస్.నిరంజన్ తెలిపారు. పట్టణంలోని ఉప్పరపాలెం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన సూచించారు.

పాఠశాల విద్యార్థులకు సాయం అందిస్తున్న ఎన్జీవోస్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి, దాత పానకాలరాయుడును ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పీవీ సాంబశివరావు, ఉపాధ్యాయులు ఎస్కే రఫీ, జి.ప్రసాదరావు, పి.శ్రీమన్నారాయణ, ఎస్ఎంసీ ఛైర్మన్ కె.అరుణ, సీఆర్‌పీ రవికిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన వేగంగా చేపట్టాలి

● కలెక్టర్ జె.వెంకటమురళి ● ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల తనిఖీ



ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను తనిఖీ చేసి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల పునర్విభజన ప్రక్రియ శరవేగంగా చేపట్టాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. పట్టణంలోని సూర్యలంక రోడ్డులో సరస్వతీమెమోరియల్ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 543 మంది విద్యార్థులు నమోదు కాగా హాజరును కలెక్టర్ పరిశీలించారు. ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసిన విద్యార్థుల హాజరు, 13 తరగతి గదులలో విద్యార్థుల హాజరును పరిశీలించారు. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న 22మంది ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రతి త్రైమాసంలో 48 పిరియడ్‌లు ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలనే నిబంధనలను విధిగా పాటించాలన్నారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘించరాదని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల గైర్హాజరుపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నిక్కచ్చిగా విద్యార్థుల హాజరు ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఎదగాలంటే అధిక పోషకాలు ఉన్న బలవర్థకమైన ఆహారం అందించాలని సూచించారు. అదే ప్రాంగణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం వడ్డింపును పరిశీలించారు. విద్యాబోధనపై ఆరా తీశారు. తరగతి గదుల ఆరుబయట భోజనం చేస్తున్న విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం వడ్డింపు, అన్నం, కూరలు, రుచిగా ఉన్నాయా లేదా అంటూ విద్యార్థులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎస్.పురుషోత్తం, ఆర్డీవో పి.గ్లోరియా, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, తహసీల్దార్ షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని కాపాడవచ్చు : తహసీల్దార్



రేపల్లె బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు

రేపల్లె, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓటుహక్కుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడవచ్చని తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేది ఒక్క ఓటు హక్కుతోనే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పి.రాంబాబు, బూత్ లెవల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

● పిట్టలవానిపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిట్టలవానిపాలెం మండల తహసీల్దార్ పి.మెహర్‌కుమార్ అన్నారు. మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ అండ్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ మెహర్‌కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు మనందరి హక్కు అని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కుపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వి.నారాయణరెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

● వేమూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధి గ్రామాల్లో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత ప్రమాణం చేయించి ర్యాలీ లు జరిపారు. వేమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాయత్రి పర్యవేక్షణలో పెద్ద ఎత్తున ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ విద్యార్థులతో ర్యాలీ జరిపారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటరీ స్థాయి అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పద్మజ, డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర, రెవెన్యూ, విద్య శాఖల సిబ్బంది పాల్గొన్నారు. విజయబాబు మాట్లాడుతూ, ఓటు విలువను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకుని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

● కొల్లూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ద్వారా సమాజ శ్రేయస్సు కోరే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయం ఎదుట ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీటీ శ్రీనివాసరావు, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చెరుకుపల్లి తహసీల్దార్ కార్యాలయంలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. మతం, భాష, జాతి, కులం, వర్గం, ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలకు ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీటీ శాంతకుమారి, రెవెన్యూ సిబ్బంది, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

● అమృతలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఓటర్ల దినోత్సవం పుర్కరించుకుని విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కుపై విద్యార్థులకు తహసీల్దార్ కూచిపూడి నెహ్రూబాబు అవగాహన కల్పించారు. ఓటు హక్కుతో పాటు పలు అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివయ్య, హెచ్ఎం నిరంజన్, ఎస్ఎంసీ ఛైర్మన్ అరమండ వినయ్‌బాబు పాల్గొన్నారు.



వేమూరులో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు



ఓటర్ల దినోత్సవం సందర్భంగా నల్లూరిపాలెంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేత కృష్ణకుమారికి బహుమతి అందజేస్తున్న చిత్రం

ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా వేమూరు తహసీల్దార్

● కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్న ఉద్యోగులు



కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న తహసీల్దార్ సుశీల

వేమూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : వేమూరు నియోజకవర్గ పరిధిలో ఓటర్ల జాబితా తయారీ, కొత్త ఓటర్లను చేర్పించడం తదితర అంశాలపై మంచి ఫలితాలను అందించిన మండల పరిధిలోని ముగ్గురు ఉద్యోగులకు జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని కలెక్టర్ వెంకటమురళి శనివారం అవార్డులు ప్రదానం చేశారు. వేమూరు తహసీల్దార్‌గా ఉంటూ నియోజకవర్గ పరిధిలో సహాయ ఎన్నికల అధికారి బాధ్యతలను విధిగా నిర్వహించి రికార్డులను తయారు చేసిన తహసీల్దార్ సుశీలకు ఉత్తమ సహాయ ఎన్నికల అధికారిగా అవార్డు ప్రదానం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ఎన్నికల విభాగం డేటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీనివాసరావుకు, వేమూరు మహిళా పోలీసుగా పని చేస్తూ కొత్త ఓటర్లను చేర్పించే విషయంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్యపరిచిన పవిత్రకు బెస్ట్ అవార్డులను కలెక్టర్ ప్రదానం చేశారు. రెవెన్యూ, సచివాలయాల శాఖలకు చెందిన ఉద్యోగులు అవార్డులు పొందిన ముగ్గురికి అభినందనలు తెలిపారు.

● భట్టిప్రోలు (కొల్లూరు), జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్విజ్ పోటీల్లో వెల్లటూరు విద్యార్థి ప్రథమ స్థానం పొందినట్లు ప్రధానోపాధ్యాయురాలు అరుణకుమారి శనివారం తెలిపారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ కార్యక్రమంలో మండల పరిధిలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.హేమంత్‌కుమార్, డి.యశ్వంత్ ప్రథమ స్థానంలో నిలిచారు. విద్యార్థులకు కలెక్టర్ వెంకటమురళి మెమెంటో, ప్రశంసా పత్రం అందించి అభినందించారని హెచ్ఎం తెలిపారు. క్విజ్ పోటీలకు శిక్షణ ఇచ్చిన సోషల్ ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, షేక్ సుభానిలను ఈ సందర్భంగా అభినందించారు.

● కర్లపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో ఉత్తమ ఏఈఆర్‌వోగా కర్లపాలెం తహసీల్దార్ కేవీబీటీ సుందరమ్మ ఎంపికయ్యారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ జె.వెంకటమురళి శనివారం తహసీల్దార్ సుందరమ్మకు ఉత్తమ అవార్డు అందజేశారు. వీరితోపాటు మండలంలోని పాతనందాయపాలెం సచివాలయంలో వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న వి.శివనాగరాజుకు ఉత్తమ బీఎల్‌వో అవార్డును కలెక్టర్ అందజేశారు.

● బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్‌కు ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్ మేనేజ్‌మెంట్ అవార్డు లభించింది. 2024వ సంవత్సరంలో రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో సమర్థవంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేందుకు గత ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సమర్థయాప్ రూపొందించినందుకు నాయబ్ రసూల్‌కు ఈ అవార్డు లభించింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడలో రాష్ట్ర అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్, సిఎస్ కె.విజయానంద్‌లు అవార్డును అందజేసి అభినందించారు. మెమొంటో, ప్రశంసపత్రంతోపాటు రూ.15 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. అవార్డు అందుకున్న ఎస్ఐ నాయబ్ రసూల్‌ను ఎస్పీ తుషార్ డూడి, సిబ్బంది అభినందించారు.



కలెక్టర్ జె.వెంకటమురళి నుంచి ఉత్తమ అవార్డు అందుకుంటున్న కర్లపాలెం తహసీల్దార్ సుందరమ్మ



కలెక్టర్ చేతుల మీదుగా మెమొంటో, ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థులు



ఐటీ కోర్ ఎస్ఐ నాయబ్ రసూల్‌కు ఎక్సలెన్స్ ఇన్ ఎలక్టోరల్ రోల్‌మేనేజ్‌మెంట్ అవార్డు అందజేస్తున్న సీఎస్ విజయానంద్

డ్రైవర్లకు నేర్పుతోపాటు ఓర్పు ఉండాలి

● జిల్లా రవాణాశాఖాధికారి టీకే పరందామరెడ్డి

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లకు నేర్పుతోపాటు ఓర్పు కూడా అవసరమని జిల్లా రవాణాశాఖాధికారి టీకే పరందామరెడ్డి తెలిపారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా స్థానిక ఎన్జీవో హోమ్‌లో లారీ డ్రైవర్లకు శనివారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీవో మాట్లాడుతూ రోడ్డు మార్జిన్‌లో వాహనాలు పార్కింగ్ చేయటం వల్ల రాత్రి సమయాలలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. మోటారు వాహనాల తనిఖీ అధికారి రంగారావు మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే సమయంలో క్రమశిక్షణ పాటించాలని కోరారు. కార్యక్రమంలో పి.శ్రీమన్నారాయణ, మెడికల్ ఆఫీసర్ నరేంద్రకుమార్, లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపం భారత రాజ్యాంగం

● వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షకు ప్రతిరూపం, ఒక ఆశాదీపంగా తరతరాలకు దారి చూపుతుందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూనా రాణి తెలిపారు. రాజ్యాంగ 75 వసంతాల వేడుకలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాలలో జరిగాయి. ఫోరం కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అసోసియేట్ డీన్ మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వాలకు రాజ్యాంగం పెద్ద పీట వేస్తుందన్నారు. సౌభ్రాతృత్వానికి, సమన్యాయాలను ప్రబోధిస్తుందని స్పష్టం చేశారు. అనంతరం రాజ్యాంగ పీఠికను పఠించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ ఎం.శ్రీరేఖ, రచయిత అడుసుమల్లి మల్లికార్జున, డాక్టర్ అక్షయ్, చిత్రకారుడు జీవీ, నాయకులు కరణం రవీంద్ర, సహదేవుడు, గురజాల శ్రీనివాసరావు, చినభూషణం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ హితం ప్రతి ఒక్కరి బాధ్యత : పట్టణ సీఐ

బాపట్ల, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ హితం ప్రతి ఒక్కరి బాధ్యత అని పట్టణ సీఐ ఆర్.రాంబాబు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణ పోలీసు స్టేషన్ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. స్టేషన్ పరిసరాలలో మొక్కలు నాటి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచి పెద్ద చేయాలన్నారు. నానాటికి అంతరించిపోతున్న చెట్ల వల్ల రుతువులు గతి తప్పి పర్యావరణ సమతుల్యత దెబ్బతింటున్నదన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు విజయ్‌కుమార్, చంద్రావతి సిబ్బంది పాల్గొన్నారు.

సంఘస్తులు సంఘటితంగా ఉండాలి

అమృతలూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : సంఘస్తులు సంఘటితంగా ఉండాలని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. కూచిపూడి ఆర్‌సీఎం చర్చిలో శనివారం పునీత చిన్నప్ప పండగ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందబాబును పూలమాలలు, శాలువాలతో ఫాదర్ అనీల్ సత్కరించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జేసుప్రసాద్, యలవర్తి బ్రహ్మానందం, మట్లపూడి జయపాల్, తుమ్మల భుజంగరావు, యలమంచిలి జగన్మోహనరావు, రావి రణధీర్, యూత్ సభ్యులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పునీత చిన్నప్ప పండగలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు తదితరులు



గాజుల్లంక ఇసుక రీచ్‌లో మైనింగ్ ఏడీతో మాట్లాడుతున్న ఆర్డీవో రామలక్ష్మి

గాజుల్లంక ఇసుక రీచ్‌ను తనిఖీ చేసిన ఆర్డీవో

● రిజిస్టర్ చూపని సిబ్బంది

● గంట ఆలస్యంగా వచ్చిన మైనింగ్ ఏడీ ● ఆగ్రహించిన ఆర్డీవో

కొల్లూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : ఇసుక తవ్వకాలు, విక్రయాలు, వసూళ్ల ఆరోపణలపై రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి గాజుల్లంక ఇసుక రీచ్‌ను శనివారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. డంపింగ్ యార్డులో ఇసుక లోడింగ్‌కు సంబంధించిన రిజిస్టర్‌ను చూపించాలని కోరగా సిబ్బంది రిజిస్టర్ అక్కడుంది ఇక్కడుంది అంటూ తెప్పిస్తున్నామంటూ కాలయాపన చేశారు. మైనింగ్ ఏడీ రాజేష్‌కుమార్ కూడా ఆర్డీవో వచ్చిన గంట తరువాత రీచ్ వద్దకు చేరుకోవడంతో ఆర్డీవో అసహనం వ్యక్తం చేశారు. క్వారీ లీజుదారుడు ఎక్కడ అని, వెంటనే ఇక్కడకు రావాలని చెప్పినా అందుబాటులోకి రాకపోవడంతో సోమవారం తనను సంప్రదించాలని అక్కడున్న సిబ్బందికి సూచించారు. నిర్దేశిత ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేయాలని, ప్రభుత్వ ధరలకు ఇసుక విక్రయాలు జరగాలన్నారు. సాయంత్రం ఆరు గంటల తరువాత ఇసుక తవ్వకాలు, రవాణా నిలిపి వేయాలని చెప్పినప్పటికీ అమలు కావడం లేదని, తనముందే ఇసుక ట్రాక్టర్లు వెళుతున్నా మీరెందుకు నిలువరించడం లేదని, ఆ బాధ్యత కూడా మీదేనంటూ ఇకపై ఆరు గంటల తరువాత తవ్వకాలు, రవాణా చేయకూడదని ఆదేశించారు. ఇకపై ఆరోపణలు లేకుండా తవ్వకాలు, చార్జీలు వసూలు చేయాలని ఇదే మీకు చివరి హెచ్చరిక అని సిబ్బందికి తెలిపారు. తనిఖీలో ఆర్డీవో వెంట రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు, తహసీల్దార్ బి.వెంకటేశ్వర్లు, సీఐ పీవీ ఆంజనేయులు, ఎస్ఐ ఏడుకొండలు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దుతాం



పారిశుధ్య కార్మికులకు దుస్తులను అందజేస్తున్న మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్

రేపల్లె, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : సమిష్టి కృషితో పురపాలక సంఘాన్ని స్వచ్ఛ రేపల్లెగా తీర్చిదిద్దుతామని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలోని ప్రజారోగ్య శాఖలో పని చేస్తున్న 153 మంది అవుట్ సోర్సింగ్ వర్కర్లకు శనివారం యూనిఫామ్, సబ్బులు, కొబ్బరినూనె, మొదలగు వంటివి శివప్రసాద్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ పురపాలక సంఘంలోని రహదారులన్నీ పరిశుభ్రంగా ఉన్నాయంటే అది పారిశుధ్య కార్మికుల కృషే అన్నారు. రేపల్లె పట్టణానికి ఎలాంటి అంటువ్యాధులు విజృంభించకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్న కార్మికుల సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు, ఛైర్‌పర్సన్ కట్టా మంగా, వైస్‌ఛైర్మన్ జీ.ప్రశాంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, కె.సుబ్బారావు, కౌన్సిలర్ ఎన్.లక్ష్మణబాబు, పంతాని సాయికుమార్, కొలసాని రాము తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు మురళీకృష్ణ

కొల్లూరు, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : పశుపోషకులు పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ అన్నారు. కొల్లూరులోని పశు వైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. గొర్రెలకు నట్టల నివారణ మందును వేసి పెంపకందారులకు ఉచితంగా మందును పంపిణీ చేశారు. ప్రభుత్వం పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా పోషకులకు పలు ప్రయోజనాలను అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి బట్టు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

● చెరుకుపల్లి, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లిలోని పశు వైద్యశాలలో శనివారం పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 507 పశువులను పరీక్షించామని, అందులో 121 పశువులకు సాధారణ పరీక్షలు, 307 పశువులకు నట్టల నివారణ మందు ఇచ్చినట్లు డాక్టర్ బొలగాని జ్యోత్స్న తెలిపారు. ఈ శిబిరంలో గర్భకోశ ఇన్‌ఫెక్షన్, చూడిపరీక్షలు నిర్వహించామని చెప్పారు. బాపట్ల డీఏహెచ్‌వో వేణుగోపాల్, ఏపీ రమణమ్మ, సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ ఛైర్మన్ ఎం.రాధాకృష్ణమూర్తి, జనసేన నాయకులు దూళ్ళ సురేష్, పంచాయతీ ఈడీలు విజయ్‌బాబు, మహేష్ హస్పటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

బాల్ బ్యాడ్మింటన్‌లో ప్రథమస్థానం సాధించిన నగరం విద్యార్థులు



బహుమతులను అందజేస్తున్న అనగాని శివప్రసాద్, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్యచౌదరి

నగరం, జనవరి 25(ఆంధ్రజ్యోతి) : శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో జరిగిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల బాల్ బ్యాడ్మింటన్ పురుషుల టోర్నమెంట్‌లో ఎస్వీఆర్ఎం కాలేజ్ నగరం విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. బాపట్ల ఇంజనీరింగ్ కాలేజ్ ద్వితీయ బహుమతిని గెలుచుకోగా ఆర్‌వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కాలేజ్ తృతీయస్థానంలో నిలిచింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం 4వ స్థానానికి అందుకుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరితోపాటు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్, దండమూడి ధరణి హాజరయ్యారు. విశ్వవిద్యాలయం సెలెక్టర్లకు అబ్జర్వర్లుగా డాక్టర్ డి.సూర్యనారాయణ, కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.శేషగిరి, డాక్టర్ ప్రీతం ప్రకాష్ బాధ్యతలు నిర్వహించారు. సెలెక్ట్ అయిన క్రీడాకారులు బెంగుళూరు నార్త్ విశ్వవిద్యాలయం బెంగుళూరులో జరుగుతున్న ఆలిండియా ఇంటర్ విశ్వవిద్యాలయం టోర్నమెంట్‌లో పాల్గొనే అవకాశం పొందారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు, డాక్టర్ పి.శ్రీనివాసరావు, ప్రసన్నబాబు, టి.వెంకటనారాయణ, కళాశాల సూపరింటెండెంట్ పి.అమరేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

హాలీమా మృతి బాధాకరం

● ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ



హాలీమా మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

కర్లపాలెం, జనవరి 25 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు రఫీ భార్య విద్యుదాఘాతంతో చనిపోవటం చాలా బాధాకరమని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. నరేంద్రవర్మ శనివారం హాలీమా భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఆమె భర్త రఫీ, కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని నరేంద్రవర్మ అన్నారు. హాలీమా అంత్యక్రియలలో నరేంద్రవర్మ పాల్గొని పాడె మోశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నక్కల వెంకటస్వామి, షేక్ బాజీ, పిట్ల వసంతరెడ్డి, ఏపూరి భూపతిరావు, కాజా, దిలీప్, రషీద్ పాల్గొన్నారు.